# గంగమ్మ గౌరమ్మా వలలో

గంగమ్మ గౌరమ్మా వలలో
గవ్వాలాడంగా వలలో
గవ్వ చిట్లిపాయె వలలో
కయ్యంబే పెరిగే వలలో
పెద్దదానివే గౌరూ వలలో
బుద్ధి నీకూ లేదా వలలో
చిన్నదానివే గంగూ వలలో
సిగ్గూ నీకూ లేదా వలలో
ఎర్రగుంట్లయి నీళ్ళు వలలో
ఏడుగడవలు దెచ్చీ వలలో
పచ్చగుంట్లయి నీళ్ళు వలలో
పదిగడువలు దెచ్చీ వలలో
నల్లగుంట్లయి నీళ్ళు వలలో
నాలుగ్గడవలు దెచ్చీ వలలో
ఈ మన్ను ఆ మన్ను వలలో

కలేరాసీబోసీ వలలో

తొక్కేను ఆ మన్ను వలలో

తొడకదులాకుండా వలలో

పిసికేను ఆ మన్ను వలలో

పిక్క కదులాకుండా వలలో

పెట్టేను ఆ గోడ వలలో

పేడెత్తకుండా వలలో